పాతనగరం అభివృద్ధి కోసం కృషి : ఎంపి అసదుద్దీన్ ఓవైసీ

చార్మినార్,జూన్ 5 ప్రభాతవార్త :
హైదరాబాద్ పాతబస్తీ అభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తానని ఎఐఎంఐఎం అధ్యక్షులు, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి అసదుద్దీన్ ఓవైసీ ఎంపిగా విజయం సాధించిన సందర్భంగా పాతబస్తీ పురానాపూల్‌కు చెందిన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జీ పుస్తె శ్రీ కాంత్,బిఆర్ఎస్ నాయకులు విష్ణుగౌడ్‌తో పాటు పలువురు కలిసి ఎంపి అసదుద్దీన్ ఓవైసీని శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతబస్తీ అభ్యున్నతి కోసం పాటు పడతానని తెలిపారు. పురానాపూల్‌కు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపిగా విజయం సాధించిన అసదుద్దీన్ ఓవైసీని కలిసి అభినందనలు తెలియజేస్తున్న నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జీ పుస్తె శ్రీ కాంత్,బిఆర్ఎస్ నాయకులు విష్ణుగౌడ్

ఎమ్మెల్యేలుగా గెలిచినా...సొంత నియోజవర్గాల్లో వెనుకంజ

-ఖైరతాబాద్‌లో దానం నాగేందర్ రెండోస్థానం
-సికింద్రాబాద్‌లో పద్మారావుగౌడ్ మూడోప్లేస్
-ఆరునెలల్లో మారిన సమీకరణాలు

ఎమ్మెల్యే దానం

ఎమ్మెల్యే పద్మారావు

హైదరాబాద్, జూన్ 5,ప్రభాతవార్త:
సికింద్రబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన దానం నాగేందర్, బిఆర్ఎస్ నుంచి పోటీచేసిన పద్మారావుగౌడ్ ఎమ్మెల్యేలుగా ఉన్న తమ సొంత నియోజకవర్గంలోపూ పట్టుసాధించలేకపోయారు. ఖైరతాబాద్‌లో దానం రెండోస్థానంలో నిలవగా..సికింద్రాబాద్ అసెంబీల్లో పద్మారావు గౌడ్ మూడో స్థానంలో నిలిచారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి బిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన దానం నాగేందర్ ఆతర్వాత కాంగ్రెస్‌లో చేరి ఎంపి అభ్యర్థిగా పోటీచేశారు. కానీ ఇప్పుడు ఇక్కడ బిఆర్ఎస్, కాంగ్రెస్ కాకుండా బిజెపి అభ్యర్థి కిషన్‌రెడ్డికి 16,500 మెజార్టీ వచ్చింది. ముఖ్యంగా నియోజకవర్గంలోని హిమాయత్‌నగర్ ,ఖైరతాబాద్, డివిజన్లలో బిజెపి పూర్తి ఆధిక్యం సాధించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు 67,165 ఓట్లు పోలవ్వగా ఇప్పుడు లోక్‌సభకు వచ్చేసరికి 16,662కు పడిపోయింది. అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థికి 45,061 ఓట్లు రాగా, తాజా ఎన్నికల్లో అదనంగా 12,063 ఓట్లు మాత్రం వచ్చాయి. దీంతో బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరి లోక్‌సభలో అభ్యర్థిగా బరిలో నిలవగా ఎమ్మెల్యేగా సాధించిన ఓట్లలో సగమైనా సాధించకపోవడం చర్చనీయంగా మారింది.

సికింద్రాబాద్‌లో...

గతేడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన పద్మారావుగౌడ్‌కు 78, 309 ఓట్లు వస్తే అందులో 45,240 మెజార్టీ దక్కింది. కానీ ఇప్పుడు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 28,153 ఓట్లుతో మూడోస్థానంలో నిలిచాడు. అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 25,202 ఓట్లకు పరిమితమైన బిజెపి తాజా పార్లమెంట్ ఎన్నికల్లో 62,429 ఓట్లతో పైచేయి సాధించింది. అసెంబ్లీ ఎన్నికల్లో 32,983ఓట్లతో రెండోస్థానంలో నిలిచిన కాంగ్రెస్ ఈఎన్నికల్లో 44,905 ఓట్లు సాధించి రెండోస్థానంలో నిలిచింది.

నగరంలో భారీ వర్షం

-పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్
-వాహనదారుల ఇక్కట్లు
-నీట మునిగిన వాహనాలు

హైదరాబాద్, జూన్ 05, ప్రభాతవార్త: నగరంలో మరోసారి భారీ వర్షం బీభత్సం సృష్టించింది. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్ష తాకిడికి ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోయింది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో మోకాళ్ళ ఎత్తు నీళ్ళు రాగా, వాహనాలు నీట మునిగాయి. సమాచారం అందుకున్న జీహెచ్ఎంసీ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రజలు ఆఫీసు పని ముగించుకుని కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్ళే సమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాంతో మాధాపూర్, హైటెక్ సిటీ, రాయదుర్గం, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, నాంపల్లి, పొట్టి శ్రీరాములు నగర్ వంటి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ నెలకొంది. సినీ పరిశ్రమ కార్మికులు, కళాకారులు ఉండే కృష్ణానగర్, ఇందిరానగర్ యూసుఫ్ గుడాలోని వర్షతాకిడికి వరదలు ఏర్పడ్డాయి. అందులో భాగంగా డ్రైనేజీలు లీక్ అయ్యి రోడ్లన్నీ జల ప్రవాహంతో పొంగిపొర్లి చెఱువును తలపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగి పడుతుండడంతో విద్యుత్ సరఫరాకి అంతరాయం ఏర్పడింది. రెండు తెలుగు రాష్ట్రాలలో నైరుతిఋతుపవనాలు విస్తరించడంతో, ఇప్పటికే వాతావరణ అధికారులు భారీ వర్షాలు పడే సూచనలున్నాయని అలర్ట్ చేసిన విషయం తెలిసిందే.

కాగా రాష్ట్రంలోని బుధవారం రాత్రి, గురువారం రోజుఏన మరికొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాల నుంచి, ఉరుములు మెరుపులతో భారీ వర్ష సూచనలు కనిపిస్తున్నాయని, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగం తో ఈదురు గాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది.

మంత్రి పొంగులేటికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,జూన్ 5 ప్రభాతవార్త:
కంటోనె మ్మెంట్ ఉప ఎన్నికల్లో తన విజయానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ అభినందనలు తెలియాజేశారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన సందర్భంగా బుధవారం మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దాల నర్సింహ్మా, నరేశ్, వెంకటేశ్ తదితరుల పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందనలు తెలుపుతున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

అగ్నివీర్ పాసింగ్ అవుట్ పరేడ్

పెరెడ్‌లో అగ్నివీర్లు

అల్వాల్, జూన్ 5 ప్రభాతవార్త:
జంటనగరాలులో కొలువు తీరి ఉన్న సైనిక విభాగాలులో బుధవారం అగ్నివీర్‌ల పాసింగ్ అవుట్ పరెడ్‌లు జరిగాయి. సికింద్రాబాద్‌లోని 1 ఇఎంఇ సెంటర్‌లో గత 31 వారాలుగా శిక్షణ తీసుకున్నారు. శిక్షణ పూర్తి చేసిన నేపథ్యంలో పూర్తి స్థాయి సైనికులుగా విధులులో చేరనున్న నేపథ్యంలో అగ్నివీర్‌ల పాసింగ్ అవుట్ పరెడ్ జరిగింది. పాసింగ్ అవుట్ పరెడ్‌కు ముఖ్య అతిథిగా 1 ఇఎంఇ సెంటర్ కమాండెండ్ బ్రిగేడియర్ ప్రశాంత్ బాజ్‌పాయ్ పొల్గొని అగ్నివీర్‌లు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. మెహిదీపట్నంలోని ఆర్టిలరీ సెంటర్‌లో కూడా పాసింగ్ అవుట్ పరెడ్ జరిగింది. సెంటర్‌లో శిక్షణ పూర్తి చేసిన 2517 మంది అగ్నివీర్ గన్నర్స్ నిర్వహించిన పరెడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆర్టిలరీ విభాగం కల్నల్ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ ముఖ్య అతిథిగా పాసింగ్ అవుట్ పరెడ్‌కు విచ్చేశారు. అగ్నివీర్‌లు నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఆయన దేశ రక్షణలో అడుగు పెడుతున్న యువ సైనికులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాలులో పెద్ద సంఖ్యలో సైనిక ఉన్నతాధికారులు అగ్నివీర్‌లకు చెందిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జూపార్కు ప్రవేశ టిక్కెట్లు ఎక్కువ ధరకు విక్రయించటం లేదు

-జూపార్కు క్యూరేటర్ సునీల్ హీరామత్

చార్మినార్,జూన్ 5 ప్రభాతవార్త :
జూపార్కు ప్రవేశ టిక్కెట్లను ఎక్కువ ధరకు విక్రయించటం లేదని నెహ్రూ జూలాజికల్ పార్కు క్యూరేటర్ డాక్టర్ సునీల్ ఎస్.హీరామత్ తెలిపారు. జూపార్కు ప్రవేశ టిక్కెట్లు 70 రూపాయలకు బదులుగా 100రూపాయలకు విక్రయిస్తున్నట్లు సోషల్ మీడియాలో వ్యాపించిన విషయం అవాస్తవమని ఆయన తెలియజేశారు. జూ పార్కు ప్రవేశ టిక్కెట్ పెద్దలకు 70 రూపాయలు, చిన్నారులకు 45 రూపాయలు, కాగా శని, ఆది వారాలతో పాటు సెలవు రోజులలో పెద్దలకు 80 రూపాయలు, చిన్నారులకు 55 రూపాయలుగా టిక్కెట్లను అమ్ముతున్నామని జూపార్కు క్యూరేటర్ హీరామత్ తెలియజేశారు.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు...వాహనాలు స్వాధీనం

చిక్కడపల్లి, జూన్ 5 ప్రభాతవార్త:
ద్విచక్రవాహనాలను దొంగిలించి తప్పించుకు తిరుగుతున్న ఒక వ్యక్తిని చిక్కడపల్లి పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. స్థానిక ఇన్స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నగరంలోని ఆర్‌కె.పురంకు చెందిన సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న హరిసింగ్ కుమారుడు అమర్ సింగ్(28) గత కొంత కాలంగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో ద్విచక్రవాహనాలను దొంగతనం చేయడం ప్రారంభించారు. ఇటువంటి దొంగతనాలను చేసి గతంలో ఉప్పల్, గోపాలపురం, తుకారాంగేట్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన కేసుల్లో జైలుకు వెళ్లి తిరిగి వచ్చారు. అయినా కూడా దొంగతనాలను చేయడం మానలేదు. ఇప్పటివరకు నేరేడ్‌మెట్, మేడిపల్లి, మార్కెట్ పిఎస్ పరిధిలో దొంతనాల కేసులు నమోదు అయి ఉన్నారు. కాగి గత నెల 29న అశోక్‌నగర్ ప్రాంతానికి చెందిన జయప్రకాశ్ అగర్వాల్‌కు చెందిన హోండా యాక్టీవా వాహనం ఇంటి ముందు పార్కు చేసి ఉంటే దొంగతనానికి గురైనట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసును నమోదు చేసిన చిక్కడపల్లి పోలీసులు సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్సు సహకారంతో విస్తృతంగా ధర్యాప్తు, గాలింపులు జరపగా అమర్‌సింగ్‌ను అనుమానాస్పదంగా గుర్తించి అదుపులోకి తీసుకుని విచారణ జరపగా చేసిన దొంగతనాలను అంగీకరించారు. నిందితుడిని అరెస్టు చేసి నాంపల్లి తొమ్మిదవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్‌కు కోర్టు ఆదేశించిందది. కాగా ఇతడి వద్ద నుంచి పలు ద్విచక్రవాహనాలను స్వాధీనంచేసుకున్నారు. ఇన్స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య పర్యవేక్షణలో అడ్మిన్ ఎస్ఐ నాగరాజు కేసును దర్యాప్తు నిర్వహించారు.

ద్విచక్రవాహనాల దొంగను అరెస్టు చేసిన దృశ్యం

శిల్పాశెట్టి భర్త కేసుని అడ్డు పెట్టుకుని లక్షలు దోచిన సైబర్ నేరగాళ్ళు

హైదరాబాద్, జూన్ 05, ప్రభాతవార్త:
బాలీవుడ్ నటి శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రా చేసిన రూ.100కోట్ల కుంభకోణంలో తన పేరు కూడా చేర్చారని చెప్పి నగరానికి చెందిన వృద్ధుడిని భయపెట్టిన సైబర్ నేరగాళ్ళు, అతడి ఖాతా నుంచి రూ.15 లక్షలు కాజేసిన వైనం ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే, సికింద్రాబాద్‌కు చెందిన ఒక 80 ఏళ్ళ రిటైర్డ్ ఉద్యోగికి గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. ముంబై అంధేరీ పోలీస్ స్టేషన్ నుంచి మాట్లాడుతున్నానని, రాజ్‌కుంద్రా చేసిన కుంభకోణంలో తన పాత్ర కూడా ఉన్నట్లు విచారణలో తేలిందని, ఆయన పేరుమీద మనీల్యాండరింగ్ కేసు నమోదు చేసి సిబిఐకి అప్పగిస్తున్నామని ఫోన్ చేసిన వ్యక్తి చెప్పాడు. అనంతరం బాధితుడి మొత్తం ఆస్తులతో పాటు అతని భార్య నగలను కూడా జప్తు చేస్తామని బెదిరించాడు. ఈ క్రమంలో ఫోన్‌కాల్‌ను సైబర్ క్రైమ్‌కు మళ్ళిస్తున్నామని మరో దొంగకు కాల్‌ను ఫార్వర్డ్ చేశాడు. అప్పటికే మానసిక ఆందోళనకు గురైన వృద్ధ బాధితుడు సైబర్ కేటుగాళ్ళ మాట నమ్మక తప్పలేదు. దాంతో సుమారు రెండు గంటలకు పైగా కేసు గురించి పలు అబద్ధాలతో వివరిస్తూ వృద్ధుడిని భయభ్రాంతులకు గురి చేశారు. మరుసటి రోజే ఈ సైబర్ నేరస్థులు తెలివిగా పోలీస్ స్టేషన్ సెటప్ చేసుకుని వీడియో కాల్ చేసే ధైర్యం చేశారు. తాము సిబిఐ నుంచి మాట్లాడుతున్నట్లు నమ్మబలికారు. రాజ్ కుంద్రాతో వృద్ధుడికేం సంబంధమంటూ ఆరా తీసి, ప్రివెన్షనాఫ్ మనీ ల్యాండరింగ్ కేసులో అతడిని అరెస్టు చేస్తామని బెదిరించారు. ఈ కేసు నుంచి బయట పడేయాలంటే ఉన్నతాధికారితో మాట్లాడు కోమని ఆదేశించారు. దాంతో ఈ వ్యవహారంలో మరో దొంగ ఎంటరై భాదితుడు దాచుకున్న ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పాటు, బ్యాంకులో ఉన్న డబ్బు మొత్తం కలిపి రూ.15.86 లక్షలు కొల్లగొట్టాడు. జరగాల్సిన నష్టం జరిగిపోయాకా బెదిరింపులకు పాల్పడిన వాళ్ళ ఫోన్ నెంబర్లు పని చేయలేదు. దాంతో అనుమానమొచ్చిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, అతడి నగదు నేరస్థులకు చేరకుండా మనీ ఫ్రీజింగ్‌తో పాటు పోలీసులు పలు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను ట్రేస్ చేసే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

బీఆర్ఎస్ భవన్ ముందు దురుసు ప్రవర్తన

-టిడిపి కార్యకర్తలపై కేసు

హైదరాబాద్, జూన్ 05, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి రెచ్చగొట్టేలా ప్రవర్తించిన తెదేపా నాయకులపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయింది. తెలంగాణ భవన్ వద్ద బందోబస్తులో ఉన్న కానిస్టేబుల్ సమాచారమందించడంతో అల్లర్లు చెలరేగేలా ప్రవర్తించిన వారిపై కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే, ఆంధ్రరాష్ట్రంలో టిడీపీ కూటమి విజయం సాధించిన సందర్భంగా కొంతమంది కార్యకర్తలు హైదరాబాద్‌లో హల్‌చల్ చేశారు. బంజారాహిల్స్ ప్రాంతంలో ఉన్న తెలంగాణ భవన్ వద్ద కారును ఆపిన పలువురు టీడీపీ జెండాలను ప్రదర్శిస్తూ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో అల్లర్లు జరిగేలా, ఓటమి పాలైన నేతలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసిన టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని అక్కడే బందోబస్తు విధులలో ఉన్న కానిస్టేబుల్ శివరాజ్ స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారమివ్వడంతో వారిని అడ్డుకున్నారు. ఈ మేరకు నిందితులపై ఐపీసీ సెక్షన్188, 153 ఏ,బీ, 185 ఏ, మోటార్ వెహికల్ యాక్ట్ కింద పలు కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

జానీ మాస్టర్ వేధింపులపై పోలీసులను ఆశ్రయించిన డ్యాన్సర్

గచ్చిబౌలి, జూన్ 5 ప్రభాతవార్త
తనను షూటింగులకు పిలువకుండా, ఇండస్ట్రీలో అవకాశాలు రాకుండా జానీ మాస్టర్ వేధింపులకు గురిచేస్తున్నాడని వాపోతూ ఓ డ్యాన్సర్ రాయదుర్గం పోలీసులను ఆశ్రయించాడు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈసంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... తెలుగు ఫిలిం అండ్ టివీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న జానీ మాస్టర్ తనను వేధింపులకు గురిచేస్తున్నాడని డ్యాన్సర్ సతీష్ బుధవారం రాయదుర్గం పోలీసులను ఆశ్రయించాడు. అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్‌లో సమస్యల మీద ప్రశ్నించినందుకు జానీ మాస్టర్ తన మీద పగపెంచుకున్నాడని పిర్యాదులో తెలిపాడు. షూటింగ్‌లకు తనను పిలువవద్దని యూనియన్ సభ్యులతో జానీ మాస్టర్ ఫోన్ చేయిస్తున్నాడని, తనకు అవకాశాలు రాకుండా అడ్డుకుంటున్నాయని వాపోయారు. తనకు షూటింగ్స్ అవకాశాలు కల్పించిన మాస్టర్స్, కోఆర్డినేటర్లను బెదిరించడంతో పాటు ఫైన్లు విధిస్తున్నాడని అన్నారు. జానీ మాస్టర్ కక్షపూరిత చర్యల కారణంగా గత నాలుగు నెలలుగా ఉపాధి లేకుండా ఇబ్బంది పడుతున్నట్లు డ్యాన్సర్ సతీష్ పిర్యాదులో పేర్కొన్నాడు. కాగా సతీష్ పిర్యాదును స్వీకరించిన రాయదుర్గం పోలీసులు ఈ విషయాన్ని ఫిలింఛాంబర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించినట్లు సమాచారం.

నిద్రిస్తున్న వాచ్‌మెన్‌పై వెళ్ళిన కాంక్రీట్ లారి..

-అక్కడిక్కడే మృతి చెందిన వాచ్‌మెన్..

పేట్ బషీరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త : నిర్మాణ దశలో ఉన్న బహుళ అంతస్తుల భవనం వద్ద పడుకుని ఉన్న వాచ్‌మెన్‌పై కాంక్రీట్ వాహనం వెనకాల టైర్ల కింద నలిగి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ రాంనారాయణ తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన హరిరాంసింగ్ యాదవ్ (40) గత వారం రోజుల కిందట కొంపల్లిలోని మై స్పేస్ నిర్మాణ సంస్థ చేపట్టిన బహుళ అపార్ట్‌మెంట్ నిర్మాణంలో వాచ్‌మెన్‌గా చేరాడు. మంగళవారం రాత్రి నిర్మాణానికి కావాల్సిన రెడ్‌మిక్స్ బోరింగ్ వాహనం డ్రైవర్ అక్కడ పడుకున్న హరిరాంసింగ్‌ను గుర్తించకుండా నిర్లక్ష్యంగా వెనకాలకు తీసుకురావడంతో వెనకాల టైర్ల కింద నలిగిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ వైద్యశాలకు తరలించారు. మృతుడి బంధు వులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వరదనీరు సమస్యల లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

-అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆదేశం

హైదరాబాద్, జూన్ 5,ప్రభాతవార్త:
వరదనీరు సమస్య లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ అధికారులు అందేశించారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ, ఖైరతాబాద్ ప్రాంతాల్లో కమిషనర్ ఈఎసి జియాఉద్దీన్‌తో కలిసి మెర్క్యూరీ తాజ్ కృష్ణ హోటల్‌వద్ద వాటర్ స్టాగ్నేషన్ పాయింట్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ వదనద నుంచి వచ్చే వరదనీరు నేరుగా వెళ్లేందుకు మెర్క్యూరీ, తాజ్ కృష్ణ హోటల్, ఆర్‌టిఏ కార్యాలయం లెక్క్యూ గెస్ట్‌హౌజ్ వద్ద సంపులు నిర్మించుటకు ప్రతిపాదనలు పంపాలని ఈఈని అదేశించారు. ఈకార్యక్రమంలో ఖైరతాబాద్ జోనల్ ఎస్ఈ రత్నాకర్, ఈఈ ఇందిరాబాయిపాల్గొన్నారు.

వాటర్ స్టాగ్నేషన్ పాయింట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ రోనాల్డ్‌రోస్

12 నుంచి టిటిడి శ్రీవారి దేవాలయం వార్షిక బ్రహోత్సవాలు

బ్రహోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రమేష్‌బాబు. చిత్రంలో త్రినాధ్‌బాబు తదితరులు

-భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎఇఓ విజ్ఞప్తి

సైఫాబాద్, జూన్ 5 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానములు (టిటిడి) శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం బాలాజీ భవన్ 19వ వార్షిక బ్రహోత్సవాలు ఈ నెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహిస్తున్నామని టిటిడి ఎఇఓ రమేష్‌బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవాలయం లోకల్ అడ్వయిజరీ కమిటి మాజీ ఉపాధ్యక్షుడు వై.టి.వి.త్రినాధ్‌బాబుతో కలిసి ఆయన ఈ బ్రహోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. 12వ తేదీ సాయంత్రం అంకురార్పణతో ఈ బ్రహోత్సవాలు పారంభమవుతాయని తెలిపారు. 13వ తేదీ ఉదయం ధ్వజారోహణం, ఆ తరువాత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు పురవీధుల్లో, రాత్రి 8 గంటలకు శ్రీహనుమంత వాహనంపై కూడా ఊరేగింపు కొనసాగుతుందని, 14వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహనంపైన స్వామివారి ఊరేగింపు జరుగుతుందని, తదనంతరం స్నపన తిరుమంజనం, రాత్రి 8 చంద్రప్రభ వాహనంపై స్వామివారి ఊరేగింపు వైభవంగా జరుగుతందన్నారు. 15వ తేదీ ఉదయం 8 గంటలకు గజవాహనంపై స్వామివారి ఊరేగింపు, 10 గంటలకు శాంతి కళ్యాణం, రాత్రి 8 గంటలకు గజవాహనంపై స్వామివారి ఊరేగింపు కొనసాగుతుందని, 16వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీవారి రథోత్సవం కన్నుల పండువగా జరుగుతుందన్నారు రాత్రి 8 గంటలకు అశ్వవాహనంపై స్వామివారి ఊరేగింపు, 17వ తేదీ 9.30 గంటలకు మహాపూర్ణాహుతి, 10.30 గంటలకు చక్రస్నానం, సాయంత్రం 6 గంటలకు శ్రీవారికి పుష్పయాగం, రాత్రి 9 గంటలకు ధ్వజారోహణం జరుగుతాయని ఆయన వివరించారు. ప్రతి రోజు ఉదయం నుంచి రాత్రి వరకు స్వామి వారికి సుప్రభాతం, తోమాల, ఆరాధన, సహస్రనామార్చన, ప్రథమ గంట, హవన నిర్వహణ, ద్వితీయ గంట, భక్తులకు సర్వ దర్శనం అనంతరం ఆలయం శుద్ధి, సర్వదర్శనం, శుద్ధి, తృతీయ గంట, సేవా, పూర్ణాహుతి, బలిహరణ, రాత్రి 9.30 గంటలకు స్వామివారి ఏకాంత సేవా జరుగుతాయని ఆయన వివరించారు. పై కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి రోజు శ్రీవారి లడ్డు ప్రసాద విక్రయం కొనసాగుతుందని, అలాగే ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు.

ఫోన్ ఎత్తలేదని మహిళపై కత్తితో దాడి

హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్‌లో అక్రమసంబంధం దారుణానికి దారి తీసింది. తన ఫోన్ కాల్ ఎత్తడం లేదని ఒక మహిళను కత్తితో పొడిచిన వ్యక్తి, తప్పించుకునేందుకు ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన కుత్బుల్లాపూర్ ప్రాంతంలో బుధవారం చోటు చేసుకుంది. దుండిగల్ పోలీసుల సమాచారం ప్రకారం, బాలానగర్‌లోని చింతల్‌లో ఉండే నిషాబాటి(38) అనే మహిళకు, గండిమైసమ్మ ప్రాంతంలో ఉండే జీవన్ ఖాన్ (35) అనే వ్యక్తితో గత కొంత కాలంగా అక్రమ సంబంధం నడుస్తోంది. అయితే ఎప్పటిలాగే నిషాకి ఫోన్ చేసిన జీవన్ ఆమెని తన రూమ్‌కు రమ్మన్నాడు. అతడి వద్దకు వస్తున్న సమయంలో ఆమెకు వరుసగా ఫోన్లు చేస్తూనే ఉన్నాడు. ఐతే ఆమె ఫోన్ చాలా సేపు కాల్ వెయిటింగ్ రావడం, జీవన్ ఫోన్‌ను ఆమె ఎత్తకపోవడంతో అనుమానించిన జీవన్, ఆలస్యంగా వచ్చిన ఆమెతో గొడవకు దిగాడు. ఇద్దరి మధ్యా మాటా మాటా పెరగడంతో కోపోద్రిక్తుడైన జీవన్ ఆమెపై కత్తితో దాడి చేశాడు. విచక్షణారహితంగా కత్తితో పొడవడంతో ఆ ప్రాంతం రక్తంతో అలుముకుంది. అనంతరం ఆ విపత్కర పరిస్థితి నుంచి తప్పించుకోవడానికి నిందితుడు ఆత్మహత్యా ప్రయత్నం చేసి గాయపడ్డాడు. సదరు మహిళ పరిస్థితి విషమించడంతో ఆమెను, గాయపడ్డ నిందితుడిని స్థానికంగా ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై స్థానికులను వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.



చింతపట్లలో వేసవి శిబిరాల ముగింపు వేడుకలు

వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఇన్స్పెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు

యాచారం జూన్5, ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో మన ఊరు మనబడి స్థాపకులు మహ్మద్ సాబేర్ ఆధ్వర్యంలో గత నెల రోజుల నుండి గ్రామంలోని నిర్వహించిన ఉచిత వేసవి ఇంగ్లిషు, వాలీబాల్ శిక్షణ శిబిరాలు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మహ్మద్ సాబేర్ మాట్లాడుతూ...దాదాపు ప్రతి రోజు ఒక 60 పైన విద్యార్థులు పాల్గొన్నారని గత నెల రోజుల నుండి ప్రతి రోజు ఉదయం ఇంగ్లీషు, వాలీబాల్ తరగతులు వాలీ బాల్ క్యాంప్ నిర్వహించారని అనుభవం గల ఉపాధ్యాయులు పిరాటి అంజయ్య, శ్రీహరి , శ్రీకాంత్ , జహంగీర్, విద్యార్థులకు తరగతులు బోధించారని , మహ్మద్ సాబేర్ విద్యార్థులకు వాలీ బాల్ శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాచారం సబ్ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ పాల్గొని విద్యార్థులు జీవితంలో ఎలా ఎదిగాలి సమాజంలో ఇంగ్లీషు ప్రాముఖ్యత , ఆరోగ్యానికి ఆటల ఆవశ్యకత గురించి చాలా చక్కటి సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలి

యాచారం జూన్ 5, ప్రభాతవార్త : క్రీడా కాంట్రాక్టర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి, బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ పేర్కొన్నారు. బుధవారం యాచారం మండలంలోని క్రీడా వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కార్మికులు చేస్తున్న ధర్నా కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ...గత 30 సంవత్సరాల నుండి సర్వీస్ చేస్తున్న వారు కూడా ఉన్నారని కాని వారిని పర్మినెంట్ చేయలేదని తక్షణమే రెండు సంవత్సరాలపైబడిన కాంట్రాక్ట్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలను అందించాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేసే రైట్ కార్మికులకు ఉందని నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని ఫామ్‌లోకి వస్తే మీ ఉద్యోగం తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. గత ఆరు రోజుల నుండి నిరసన కార్యక్రమం చేపడుతున్న క్రీడా యాజమాన్యం స్పందించపోవడం శోచనీయమన్నారు. తక్షణమే క్రీడా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి, బ్రహ్మయ్య , మండల కన్వీనర్ చందు నాయక్, యూనియన్ అధ్యక్షుడు రాములు, నాయకులు బాలకృష్ణ, శివుడు, యాదయ్య, పెద్దయ్య, శ్రీకాంత్, కృష్ణ, గణేష్, సుజాత, తిరుమల, రాణి, లక్ష్మమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం...పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

చౌడపూర్ జూన్5, ప్రభాతవార్త : ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా చౌడపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పలువురు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి , ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ముఖ్యపాత్రదారులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఎస్ఎంసి చైర్‌పర్సన్ యాదమ్మ, నర్సింలు, పంచాయతీ కార్యదర్శి స్వరూప, యువ నాయకుడు మఠం రాజశేఖర్, కారొబార్ ఆనంద్, పలువురు పాల్గొన్నారు.

జిల్లా న్యాయమూర్తిని కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

జిల్లా న్యాయమూర్తిని కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

తాండూరు, జూన్ 5, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ ఆండ్ సెషన్స్ జడ్జి ఎస్ శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాండూరుకు కేటాయించిన అదనపు మున్సిప్ కోర్టు ప్రారంభంతో పాటు కావల్సిన సిబ్బంది విషయంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో తాండూరు న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పినమోని శ్రీనివాస్, పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు శ్రీనివాస్‌రెడ్డి, పటేల్ రాంరెడ్డి, యెద్రామి విశ్వనాథ్ ఉన్నారు.

రఘువీర్‌రెడ్డికి జక్కు అభినందన

అత్యధిక మెజార్టీ సాధించిన కుందూరు రఘువీర్‌రెడ్డిని కలుసుకున్న వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

ఆమనగల్లు, జూన్05, ప్రభాతవార్త: నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన కుందూరు రఘువీర్‌రెడ్డిని బుధవారం ఆమనగల్లు మండల వైస్ఎంపీపీ జక్కు అనంతరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రికార్డు స్థాయి మెజార్టీ సాధించిన రఘువీర్‌రెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈయనతోపాటు నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిని సన్మానించి అభినందించారు. రికార్డు మెజార్టీ సాధించడం నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీతో పాటు కుందూరు కుటుంబంపై ప్రజలకు ఉన్న అభిమానమే కారణమని జక్కు అన్నారు.

ఎంఐఎం విజయంతో దారుసలంలోని సంబురాలు

ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తన సోదరుడు చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీకి మిఠాయిలు తినిపిస్తున్న దృశ్యం

చార్మినార్, జూన్ 5 ప్రభాతవార్త : ఎఐఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ ఐదవ సారి హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపిగా విజయం సాధించిన సందర్భంగా దారుసలాంలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎంఐఎం నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తన సోదరుడుచాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌తో పాటు ఎంఐఎం శాసన సభ్యులు, ఎమ్మెల్సీలకు మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఎంపి అసదుద్దీన్ ఓవైసీ పార్టీ విజయం కోసం కృషి చేసిన నాయకులు. కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పాతబస్తీలోని పలు ప్రాంతాలకు చెందిన నాయకులు, ప్రజలుదారుసలాంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయానికి చేరుకుని ఎంపి అసదుద్దీన్ ఓవైసీని అభినందించారు. ఈ కార్యక్రమంలో చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, బహదూర్‌పుర ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, యాకుత్‌పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మురాజ్, నాంపల్లి ఎమ్యెల్యే మాజిద్ హుస్సేన్‌తో పాటు ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. మూడు లోక్‌సభ స్థానాలకు పోటీ చేసిన ఎంఐఎం సార్వత్రిక ఎన్నికల్లో ఎఐఎంఐఎం మూడు పార్లమెంట్ నియోజకవర్గాలలో పోటీ చేసింది. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎఐఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ, మహారాష్ట్రలోని ఔరంగాబాద్ పార్లమెంట్ నియోజకర్గం నుంచి సయ్యద్ ఇంతియాజ్ అలీ, బిహార్‌లోని కిషన్‌గంజ్ నుంచి అక్తరుల్లా ఇమాన్ పోటీ చేశారు. అసదుద్దీన్ ఓవైసీ ఐదవ సారి ఎంపిగా ఘన విజయం సాధించారు. 2019లో ఔరంగాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపిగా విజయం సాధించిన సయ్యద్ ఇంతియాజ్ అలీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎస్‌హెచ్ఎస్ పార్టీ అభ్యర్ధి చేతిలో ఓడి పోయారు. కాగా కిషన్‌గంజ్ నుంచి పోటీ చేసిన ఎంఐఎం అభ్యర్ధి అక్తరుల్లా ఇమాన్ మూడవ స్థానంలో నిలిచారు. కాగా ఎంపి అసదుద్దీన్ ఓవైసీ ఐదు సార్లు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వరుసగా విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో 1,00,145 ఓట్ల మెజార్టీతో, 2009 ఎన్నికల్లో 1,13,865 ఓట్ల మెజార్టీతో, 2014 ఎన్నికల్లో 2,02,454 ఓట్ల మెజార్టీతో, 2019లో 2,82,187 ఓట్ల మెజార్టీతో గెలు పొందారు. కాగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో అసదుద్దీన్ ఓవైసీ తన సమీప బిజెపి అభ్యర్ధి మాధవిలతపై 3,38,087 ఓట్ల మెజార్టీతో ఘన విజయంసాధించారు. ఎంఐఎంకు కంచుకోటగా ఉన్న హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 1984 నుంచి 2024 వరకు ఎఐఎంఐఎం పార్టీ విజయం సాధిస్తు వస్తున్నది. కాగా హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్ధి వలీ ఉల్లా సమీర్‌కు 62962 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్ధి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌కు 18641 ఓట్లు లభించాయి. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు డిపాజిట్ కూడ దక్క లేదు.

మణికొండ మున్సిపల్‌కు “ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్మెంటల్ పర్‌ఫార్‌మెన్స్” అవార్డు

- ఆనందం వ్యక్తం చేసిన కమిషనర్ ప్రదీప్ కుమార్

నార్సింగి, జూన్ 5 ప్రభాతవార్త : ప్రపంచ ఎన్విరాన్మెంటల్ డే సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు మణికొండ మున్సిపాలిటీకి ప్రకటించిన “ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్మెంటల్ పర్‌ఫార్‌మెన్స్” అవార్డును కమీషనర్ ప్రదీప్ కుమార్ ఐఏఎస్ అధికారిణి వాణిప్రసాద్ చేతులపై అందుకున్నారు. గత మూడేళ్లగా మణికొండ మున్సిపాలిటీ అధికారులు ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను వర్మీ కంపోస్టు ఎరువుగా తయారు చేస్తున్నారు. చెత్తను ఎరువుగా మార్చి మొక్కలకు ఎరువుగా ఉపయోగపడేల చేస్తూ పొల్యూషన్ తగ్గడానికి దోహద పడుతున్నారని, ఇలాంటి వారికి ప్రోత్సహిస్తూ, అభినందిస్తే మరింత మంది ఇలాంటి మంచి పని చేసేందుకు ముందుకు వస్తారన్న ఉద్దేశంతో ఈ అవార్డును మణికొండ మున్సిపల్ కమీషనర్‌కు అందించడం జరిగిందని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ అవార్డులు, అభినందనలు మనం మరింత ఉత్సాహంగా పని చేసేందుకు ఉపకరిస్తాయని తెలిపారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది మరింత కష్టపడి చెత్త నుంచి వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేయాలని సూచించారు. అనంతరం మణికొండ మున్సిపాలిటీలోని హుడాకాలనీలో ప్లాంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇఇ దివ్యజ్యోతి, ఏఇఇ సాయి మౌనిక పాల్గొన్నారు.

ప్రపంచ ఎన్విరాన్మెంటల్ డే సందర్భంగా ఐఏఎస్ అధికారిణి వాణీప్రసాద్ చేతుల మీదుగా “ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్మెంటల్ పర్‌ఫార్‌మెన్స్” అవార్డును అందుకుంటున్న కమీషనర్ ప్రదీప్ కుమార్.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

-జిహెచ్ఎంసి డిప్యూటి కమిషనర్ రవి కుమార్
-పర్యావరణంపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

అత్తాపూర్ జూన్ 5, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అత్తాపూర్‌లోని ఎలిమినేట్ సైట్‌లో జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ప్రేరణ పాఠశాల విద్యార్థులకు , భూముల పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే శక్తి అనే అంశంపై చిత్రలేకన పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి డిప్యూటి కమిషనర్ రవి కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిప్యూటి కమిషనర్ మాట్లాడుతూ....పర్యావరణాన్ని సంరక్షించుకోవడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపిన అది జీవరాశి మనుగడకే పెనుముప్పుగా పరిణమించే ప్రమాదం ఉందని అన్నారు. గాలి, నీరు, ఆకాశం, వృక్ష సంపదలతో పాటు సమస్త జీవరాశులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకంలో ముఖ్యపాత్ర పోషించాలని సూచించారు. అనంతరం చెత్త లేకుండా జివిపిని అందించినందుకు ఎస్ఎఫ్ఎ వెంకటేష్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జిఎం శ్యామ్ సుందర్ నాయక్, జడ్ఎస్ఐ ఇంచార్జ్ డా. దీపా జైస్వాల్, డైఎస్‌డబ్ల్యుఎం శ్రీనివాసులు, యుబిడి మేనేజర్ ప్రసన్న కుమార్, పారిశుధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్లు పంపిణీ..వేగం కంటే దిశ ముఖ్యం..

బేగంపేట జూన్ 5, ప్రభాతవార్త

వేగం కంటే ప్రయాణించే దిశ కూడా ముఖ్యమని, వాహనదారులు సరైన మార్గంలో ప్రయాణించినట్లైతే ప్రమాదాలను నివారించవచ్చని బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఏసీపీ జీ. శంకరరాజు అన్నారు. బుధవారం బేగంపేట టీటీఐ లో సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఏసీపీ చేతుల మీదుగా హెల్మెట్ల ను ఉచితంగా అందజేసారు. బుధవారం బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్‌లో టీటీఐ, చెన్నైస్‌అమిత్ర ఇంటర్నేషనల్ ఇనిసిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ బల్కంపేట ఆధ్వర్యంలో విధ్యార్థులకు మరియూ ట్రాఫిక్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు నివారణ అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ హైదరాబాద్ పరిధిలో ఇప్పటికే రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేసిన వారిపై కేసులు నమోదయ్యాయన్నారు. నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క వాహనదారుడు సుఖ వంతమైన ప్రయాణం సాగించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటుబెల్ట్ ధరించి వాహనాలు నడపాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయాన్, శ్రీకృష్ణ, హీరో మోటార్స్ శ్రావణ్‌కుమార్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన బిజెపి నేతలు



అత్తాపూర్ జూన్ 5, ప్రభాతవార్త : చేవెళ్ల పార్లమెంట్‌లో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ భారీ మెజర్టీతో గెలవడంతో బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మల్లారెడ్డి, తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...పేదలకు సంక్షేమ పథకాలు అందలంటే అది బిజెపితోనే సాధ్యమని భావించి నరేంద్రమోడీకి ప్రజలు మూడోసారి పట్టం కట్టారని పేర్కొనారు. అదేవిధంగా చేవెళ్ల బిజెపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

ఘట్‌కేసర్, జూన్ 5, ప్రభాతవార్త: మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఏయూ ఫార్మసీ డీన్ డాక్టర్ వి. వసుధభక్షి అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిదాయ్యలంలో బుధవారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏయూ ఎన్ఎస్ఎస్ టీమ్, నిమ్స్ సంయుక్తంగా వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏయూ ఆవరణలో పలు రకాల మొక్కలను నాటి నీరు పోశారు. ఈకార్యక్రమంలోఎన్ఎస్ఎస్ యూనిట్-1 అధికారి డాక్టర్ జె. రాజేం ద్రప్రసాద్, యూనిట్-4 అధికారి జి. కిరణ్‌కుమార్, వాలీంటర్లు పాల్గొన్నారు.

మన భూమి..మన భవిష్యత్ నినాదం

పర్యావరణ దినోత్సవంలో పాల్గొన్న డైరక్టర్ క్రిష్ణారెడ్డి, విభాగాధిపతులు, విద్యార్థులు

ఘట్‌కేసర్, జూన్ 5, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ సమీపంలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. కళాశాల డైరక్టర్ డాక్టర్ సీవీ క్రిష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. మొక్కలు నాటి పచ్చధనం పెంపొందించే సామాజిక భాధ్యత కల్గి ఉండాలని ఆయన సూచించారు. ‘ మన భూమి-మన భవిష్యత్’ అనే నినాదంతో 500 మంది విద్యార్థులు ర్యాలీలో పాల్గొని నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ టి. రవీంద్రరెడ్డి, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ కె. రామేశ్వరయ్య, టిపిఓ కె. శ్రీకాంత్, ఎన్ఎస్ఎస్ విభాగం ఇంచార్జ్ డాక్టర్ బి. రాజేందర్‌గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏయూలో వక్తృత్వం, పోస్టర్ తయారీ పోటీలు

విద్యార్థికి బహుమతి అందజేస్తున్న నిమ్స్ డీన్ లక్ష్మీప్రసన్న

ఘట్‌కేసర్, జూన్ 5, ప్రభాతవార్త: విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్గిఉండాలని నిమ్స్ డీన్ డాక్టర్ బి. లక్ష్మీప్రసన్న అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ టీమ్, నీలిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంయుక్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ‘మనభూమి-మన భవిష్యత్’ అంశంపై వక్తృత్వం, పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతభను కనబరచగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డీన్ లక్ష్మీప్రసన్న చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పర్యావరణ పునరుద్ధరణ పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించి, సృజనాత్మకతను ప్రోత్సహించడమే లక్ష్యంగా పోటీలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్య విభాగం కమ్యూనిటీ మెడిసిన్ హెడ్ డాక్టర్ సంధ్య, సహాయ ప్రొఫెసర్ డాక్టర్ లింగస్వామి, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ జె. రాజేంద్రప్రసాద్, యూనిట్-4 అధికారి జి. కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
-మర్రి నిరంజన్ రెడ్డి

మొక్కను నాటుతున్న మర్రి నిరంజన్ రెడ్డి

ఆదిభట్ల జూన్ 5, ప్రభాతవార్త : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిభట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి తన ఫామ్ హౌస్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ చిన్న పెద్ద తేగా లేకుండా సొంతంగా ఒక మొక్కను నాటాల్సిందిగా పేర్కొన్నారు. రోజురోజుకు పెరుగుతున్న వాహనాల నుండి వచ్చే పొగ వల్ల గాలిలో కాలుష్యం ఏర్పడుతుందని కాలుష్యం వల్ల ఓజోన్ పొర దెబ్బతిని చాలా అనర్థాలకు దారి తీస్తుంది. కావున ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి భవిష్యత్తుకు స్వచ్ఛమైన గాలిని అందిస్తే మార్గదర్శకులు అవుతారని అందుకే పెద్దలు వృక్షో రక్షిత అన్నారని పేర్కొన్నారు.

భవిష్యత్ బిజెపిదే....

కొండ విశ్వేశ్వర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి

షాబాద్, జూన్ 5, ప్రభాతవార్త : రాబోయే రాజకీయ భవిష్యత్ బీజేపీ పార్టీదేనని బీజేపీ జిల్లా కార్యదర్శి జి. వెంకట్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, మెదక్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావులను బీజేపీ సీనియర్ నాయకుడు ప్రభాకర్‌రెడ్డితో నగరంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీజేపీ ఘనవిజయం సాధించిందంటే కార్యకర్తలు, నాయకుల సమిష్టి కృషితోనే అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు బీజేపీ వెంట ఉన్నారని, అందుకే బీజేపీ విజయం సాధ్యమైందన్నారు. తెలంగాణలో బీజేపీనే ప్రత్యామ్నాయమన్నారు. పదేళ్ల పాటు పాలన చేసిన బీఆర్ఎస్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందన్నారు. బీఆర్ఎస్ కంచుకోటగా చెప్పుకుని మెదక్ స్థానంలో కూడా కాషాయ జెండా ఎగరవేశామన్నారు. ఇక భవిష్యత్ బీజేపీదేనని తెలిపారు.

పేదలకు అన్నదానం చేసిన చెస్ నిర్వాహకుడు

నిరుపేదలకు అన్నదానం చేస్తున్న జగన్. తదితరులు.

షాద్‌నగర్, జూన్ 5, (ప్రభాతవార్త) : అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అలాంటి అన్నదానం చేయడం చాలా సంతోషంగా షాద్‌నగర్ చెస్ అకాడమీ నిర్వహకుడు వానరాసి జగన్ అన్నారు. బుధవారం షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర సహకార సమితి వద్ద ఉన్న రిటైర్డ్ ఉపాధ్యాయుల సేవా సమితి సహకారంతో నిరుపేద ప్రజలకు తన వంతుగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... చిన్న వయస్సులోనే ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచనతో నిరుపేదలకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని పలువురు ఆకాక్షించారు. అనంతరం చిన్నారులు, పెద్దలతో కలిసి తన జన్మదినోత్సవ వేడులను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి నిర్వహకులు క్రాంతికుమార్, బాల్‌రాజ్‌గౌడ్, రమేష్, పాతూరి బ్రహ్మయ్య, సోహెల్, శ్రీకాంత్, బాలు, అహ్మద్, కార్తీక్ సాగర్, మురళీ, గిరిబాబు, శేఖర్‌గౌడ్, మల్లేష్, అవుల రమేష్, రాజునాయక్, దిన్నారం శంకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

పూలమొక్కలను బహుమతిగా అందజేస్తున్న చిన్నారులు.

షాద్‌నగర్, జూన్ 5, (ప్రభాతవార్త) : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని చిన్నారుల నుంచి పేదల వరకు ప్రతి ఒక్కరు చెట్లను పెంచి భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలని విద్యావేత్త అవార్డు గ్రహిత ఎన్‌కె రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఠాగూర్ స్కూల్ చిన్నారులు ఆయనకు మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పర్యావరణ రక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా మెలగాలని ఆయన సూచించారు. రియల్ వ్యాపారం విస్తరిస్తూ పచ్చని చెట్లు కనుమరుగు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్తు తరల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు. విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిపి విజయంపై ఘట్‌కేసర్ నాయకుల హర్షం

ఘట్‌కేసర్, జూన్ 5, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ విజయం సాధించడం పట్ల ఘట్‌కేసర్ టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో బుధవారం మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ జైతెలుగు దేశం, జైచంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి అహంకార, అసమర్థ పరిపాలనకు వ్యతిరేకంగా ఏపీ ఓటర్లు చంద్రబాబుకు పట్టం గట్టారని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రెండు తెలుగు రాష్ట్రాలలో విశేషమైన అభివృద్ధి జరిగిందని, సాఫ్ట్‌వేర్ రంగం పుంజుకొని వేలాది మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రజాధరణతో తిరిగి సీఎం కావడం పట్ల తెలుగు రాష్ట్రాల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని ఆయన నాయకత్వంలో అమరావతి నగరం పునర్నిర్మాణం జరిగి ప్రజలకు అన్ని రకాల మెరుగైన పరిపాలన అందుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసమావేశంలో నాయకులు సామల జగన్మోహన్‌రెడ్డి, కొత్త బిక్షపతిగుప్త, టి. తిరుపాల్, పాటి సురేందర్‌రెడ్డి, టి. మహేశ్‌బాబు, శిష్టా సూర్యనారాయణరావు, ఉడుతల మధుబాబు, జి. చంద్రయ్య, మద్ది రాముగౌడ్, బత్తుల మహేశ్‌గౌడ్, ఎరుకల అశోక్‌గౌడ్, పాటి జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం : మైనంపల్లి

బొల్లారం తోట ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావ్ తదితరులు

కంటోన్మెంట్, జూన్ 5 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావ్ తెలిపారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన శ్రీగణేష్ బుధవారం బొల్లారంలోని తోట ముత్యాలమ్మ ఆలయంలో మైనంపల్లితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మైనంపల్లికి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కంటోన్మెంట్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పర్చే విధంగా చర్యలు తీసుకోవాలని మైనంపల్లి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, చిర్రబోయిన సంతోష్ యాదవ్, పెద్దాల నర్సింహ్మా, సదానంద్ గౌడ్, నరేశ్, ఖదీర్వన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు అభినందనలు తెలిపిన మోండా డివిజన్ కాంగ్రెస్ నేతలు

కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఎన్.శ్రీగణేష్ ఘన విజయం సాధించినందుకు మోండా డివిజన్ కాంగ్రెస్ నేతలు అల్లాడి గౌరి శంకర్, నందికంటి రవిలు బుధవారం తుకారాంగేట్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిసి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాటి కాయల యేసు రత్నం, కేక్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరం నూతన కార్యవర్గం

సమావేశంలో పాల్గొన్న శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరం నూతన కార్యవర్గం

చార్మినార్, జూన్ 5 ప్రభాతవార్త : పాతబస్తీ హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా కొత్త కమిటీని ప్రకటించారు. శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరం కమిటి నూతన అధ్యక్షులుగా కె.జగమోహన్ పర్షాద్, కార్యదర్శిగా కె.దత్తాత్రేయ, పాట్రన్‌గా జి.నిరంజన్, కోశాధికారిగా ఎ.సతీష్ కుమార్, సలహాదారులుగా జి.రాజారత్నం, డాక్టర్.ఆవుల భరత్ ప్రకాష్, రామ్‌దేవ్ అగర్వాల్, ఉపాధ్యక్షులుగా డిఆర్.ప్రభాకర్, ఎం.క్రిష్ణ, ఎం.వినోద్, సంయుక్త కార్యదర్శులుగా ఎం.విజయ్ కుమార్, చేతన్ కుమార్ సూరి, జి.శ్రీనివాస్, జోగేందర్ సింగ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్.పి.క్రాంతి కుమార్, యూత్ కమిటి కన్వీనర్‌గా మహేష్ కుమార్‌తో పాటు ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

విద్యానగర్‌లో బిజెపి సంబురాలు

చిక్కడపల్లి, జూన్ 5 ప్రభాతవార్త: సికింద్రాబాద్ లోకసభ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ బుధవారం విద్యానగర్‌తో పాటు వివిధ ప్రాంతాలలో ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గానుగపాటి సూర్యానారాయణ శర్మ తదితరులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుతూ బాణాసంచా కాల్చారు. దేశంలో తిరిగి మోదీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాబోతోందని, ఇది శుభపరిణామం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు తిరస్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు వివిస్టి రాజు, విజయ్‌నాథ్ చిన్నా, ఆకుల సురేందర్, ఉమేశ్, ఓ.శ్రీకంత్, ఆనంద్‌రావు, దోనెటి సత్యం తదితరులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా మోదీ హవా కొనసాగిందని, ప్రజలంతా బిజెపివైపే ఉన్నారని, ఎన్డీఏ కూటమి తిరిగి అధికారంలోకి రావడం ఖాయమైపోయిందని అన్నారు. మోదీ మూడవసారి ప్రధానమంత్రి అవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, మోహన్, శేషసాయి, కౌండిన్యప్రసాద్, సాయి కృష్ణయాదవ్, నర్సింగరావు, జగదీశ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మంచి మెజారిటీతో బిజెపికి పట్టం కట్టిన ప్రజలకు కృతజ్ఞతలు

చిక్కడపల్లి, జూన్ 5 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలు సికింద్రాబాద్ లోకసభ స్థానానికి జరిగిన ఎన్నికల్లో బిజెపికి మంచి మెజారిటీ ఇచ్చి తిరిగి కమలానికి పట్టం కట్టారని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్ అన్నారు. బుధవారం గాంధీనగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నాలుగు నెలలకే ప్రజలు బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారని, ఇది శుభపరిణామం అని, మరీ ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ మూడవ స్థానానికి పరిమితం కావాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గాంధీనగర్ డివిజన్ ప్రజలంతా బిజెపికి అండగా నిలిచి ఓట్లు వేశారని, వారికి తామంతా రుణపడి ఉంటామన్నారు. ముషీరాబాద్ బిజెపి రథసారథి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ నేతృత్వంలో భారీ గెలుపు సాధించడం విశేషమన్నారు. ఇదే ఉత్సాహంతో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పనిచేసి బిజెపి బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం కాలరాసింది

-అంబటి కృష్ణమూర్తి ఆరోపణ



అంబటి కృష్ణమూర్తిని సత్కరిస్తున్న కేంద్ర మాజీ మంత్రులు, ఐఎన్‌టియుసి నేతలు

సైఫాబాద్, జూన్ 5 ప్రభాతవార్త: గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాసిందని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డా.అంబటి కృష్ణమూర్తి ఆరోపించారు. మేజారిటి లేకపోయినా అడ్డదారిలో ప్రభుత్వం ఏర్పాటుకు బిజెపి ప్రయత్నిస్తున్నదని ఆయన విమరి్శంచారు. బుధవారం నాడి క్కడ పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ హాల్‌లో జరిగిన ఐఎన్‌టియుసి ము ఖ్య కారి ్మక సంఘాల నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 కోడ్‌లను తక్షణమే రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ అధిక వేతనాలు, మెరుగైన పని పరిస్థితులు, కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం దశాబ్ధాలుగా ఐఎన్‌టియుసి పోరాడుతున్నదని చెప్పారు. దేశంలోని లక్షలాది మంది కార్మికులు ఎంతో కష్టపడి సాధించుకున్న చట్టాలను అమలు చేసేంత వరకు కార్మికులు ఉద్యమించాలని కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి సూచించారు. ఈ సమావేశానికి భారత కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షుడు గోల్లపల్లి దయానందరావు అధ్యక్షత వహించగా, ఐఎన్‌టియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి బి.అమర్ బాబు, కార్యదర్శి ఎన్.నాగరాజు, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుంజా శ్రీనివాస్, గూడా ఐలయ్య, దైవజ్ఞశర్మ, వి.జి.ఆర్.నాగరాజు, సి.హెచ్.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న మక్తల ఫౌండేషన్ ప్రతినిధులు

మొక్కలు నాటుతున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

మొక్కలు నాటుతున్న టీటీఐ ఏసీపీ శంకరరాజు.

మొక్కలు నాటాలి, పర్యావరణాన్ని కాపాడాలి

కంటోన్మెంట్, జూన్ 5 ప్రభాతవార్త : కాలుష్య నివారణకు మొక్కలు నాటి వాటిని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మక్తల ఫౌండేషన్ ఛైర్మన్ జలందర్ గౌడ్ తెలిపారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సికింద్రాబాద్‌లోని సోమ సుందరం వీధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కె.వేణు, సుబ్రమణ్యం, మహేశ్, భాస్కర్ పాల్గొన్నారు.

రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలో

బేగంపేట జూన్ 5, ప్రభాతవార్త : అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని సోమసుందరం వీధిలో మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మక్తాల ఫౌండేషన్ ఛైర్మన్ జలంధర్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తన ద్విచక్ర వాహనంపై ఫ్లెక్సీలతో పాటు మొక్కలు పెట్టుకుని ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు మొక్కలు పంపిణీ చేసారు.

నిజాంపేట్‌లో...

నిజాంపేట్, జూన్ 5, ప్రభాతవార్త : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటి ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు మనకి చాలా విధాలుగా ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రధానంగా మనకి ప్రాణ వాయువుని ఇస్తున్నాయని, అలాంటి చెట్లని నరికివేసి, పర్యావరణానికి, మానవులతో పాటు వివిధ జీవుల జీవనానికి హాని కలిగిస్తున్నారని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని, ప్రతీ ఒక్కరు కనీసం రెండు మొక్కలు నాటాలని, జీవన శైలిని మెరుగుపరిచే మార్పు ఎలాంటిదైనా మనతోనే మొదలవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాడి మహేష్, లింగాల గంగాధర్, పి.ప్రభాకర్‌రెడ్డి, ఎన్. బాలకృష్ణ, ప్రశాంత్ రెడ్డి, సర్ల లక్ష్మణ్, శివనాగరాజుయాదవ్, మురళీచారి, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బేగంపేటలో..

బేగంపేట జూన్ 5, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని కాపాడాలని బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు. బుధవారం బేగంపేట టీటీఐ ఆవరణలో సిబ్బందితో కల్సి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి మనకు తెల్సిన ఏకైక ఇల్లు అని, మనం పుట్టిన నాటి నుంచి చనిపోయే వరకు భూమి ప్రతి ఒక్కరికీ చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పంచుతుందని ఆయన అన్నారు. అలాంటి భూమిని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని కాపాడుకోవాలన్నారు.

జగన్ పాలనపై ప్రజల విరక్తికి ఈ తీర్పు నిదర్శనం

- సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా

కార్యక్రమంలో పాల్గొన్న సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిన్నమనేని సాయిబాబా, బాల్‌రాజ్‌గౌడ్

చిక్కడపల్లి, జూన్ 5 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజలోన్ల నెలకొన్న విరక్తికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా అభివర్ణించారు. బుధవారం చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వీధిలో మాజీ కార్పొరేటర్, ఆ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, రామ్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్‌గౌడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఎపిలో చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడబోతున్న సందర్భంగా విజయోత్సవాలు నిర్వహించారు. మిఠాయిలు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. సాయిబాబా, బాలరాజ్‌గౌడ్ మాట్లాడుతూ జగన్ పాలనలో ఆ రాష్ట్ర ప్రజలు అనుభవించిన కష్టాలను విసుగుచెందిన ప్రజలు ఈ తీర్పుతో తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారన్నారు. ఇదే సమయంలో చంద్రబాబునాయుడు పాలనా సమర్ధత, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నిబద్ధత, మోదీ సహకారంతో ప్రజల్లో నెలకొన్న విశ్వాసం, రాష్ట్ర బాగుపడాలన్న ఆకాంక్ష ఈ తీర్పు ద్వారా స్పష్టమైందన్నారు. ఇంత భారీమెజారిటీతో విజయం కట్టబెట్టిన ప్రజల విశ్వాసం నిలబెట్టుకునేలా కూటమి పాలన ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం నాయుడు, శంకరరావు, పి.ఉదయ్‌కుమార్‌గుప్త, శివకృష్ణ, సాయి, రమేశ్‌చారి, పుల్లయ్య వీణాదేవి, తన్వీ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యావ్యవస్థలోని లోపాలను సరి చేయండి

-విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఎంపి.ఆర్.కృష్ణయ్య వినతి

బుర్ర వెంకటేశంకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ సత్యం, నీలం వెంకటేష్ తదితరులు

హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త: ఉన్నతవిద్యావ్యవస్థలో ఉన్న లోపాలు సరిదిద్ది విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని జాతీయ బిసిసంక్షేమసంఘం అధ్యక్షులు ఎంపి .ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జసత్యం, నీలం వెంకటేష్ ,రాజ్‌కుమార్ తదితర నాయకులతో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు వినతిపత్రం అదజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 7వేలకోట్ల ఫీజుల బకాయిలను చెల్లించాలన్నారు. అలాగే 290 కాలేజీ హాస్టళ్లకు సొంతభవనాలు నిర్మించాలని . ఇంజనీరింగ్, ఎంబిఏ, ఎంసిఏ, పిజి, డిగ్రీ ,ఇంటర్ చవదివే తదితర బిసివిద్యార్థులకు మొత్తం ఫీజులు చెల్లించే స్కీంను పునరుద్దరించాలన్నారు. అలాగే ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బిసి ఇబిసి విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు మంజూరు చేయాలన్నారు. అలాగే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రెండు బిసి గురుకుల పాఠశాలలు, జిల్లాకు రెండు డిగ్రీ కాలేజీలను మంజూరు చేయాలన్నారు. విదేశీవిద్య స్కీం, బడ్జెట్‌ను 300కోట్లకు పెంచాలని, బిసిస్టడీసర్కిల్‌లకు 200కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పలువురు బిసి నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

-మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జెల రాజశేఖర్ మాదిగ

కార్యక్రమంలో పాల్గొన్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జెల రాజశేఖర్ మాదిగ తదితరులు

చిక్కడపల్లి, జూన్ 5 ప్రభాతవార్త: కేంద్రంలో నరేంద్రమోదీ నాయకత్వంలో ఏర్పడబోయే ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తారని విశ్వసిస్తున్నామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ముషీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జెల రాజశేఖర్ మాదిగ ఆశాభావం వ్యక్తంచేశారు. బుధవారం రామ్‌నగర్ చౌరస్తాలో మాదిగరిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ విజయోత్సవాలు జరుపుకున్నారు. ముందగా రామ్‌నగర్ చౌరస్తా అమరవీరుల స్థూపం దగ్గర మిఠాయిలు పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నేతలు గండికృష్ణ మాదిగ, బిజెపి దళిత మోర్చ రాష్ట్ర నాయకుడు నందగిరి నరసింహ మాదిగ, సీనియర్ నేతలు చిలక ఎల్లయ్య మాదిగ, సిద్దంకి దుర్గాప్రసాద్ మాదిగ, ఇల్లెందుల ఎల్లయ్య మాదిగ, తాండ్ర మురళీమాదిగ, బిజెవైఎం ముషీరాబాద్ కన్వీనర్ గడ్డం నవీన్ మాదిగ, మీసాల శంకర్‌మాదిగ, అమ్ముగూడెం దశరథ్‌మాదిగ, ఎర్రోళ్ళ సతీష్ మాదిగ, పాపడి రాజుమాదిగ, గంగాధరి మహేష్‌కుమార్ మాదిగ, మేకల సత్యనారాయణ మాదిగ, చింతలకుమార్ మాదిగ, పల్లెపు యాదయ్య గురుకు నాగేశ్‌మాదిగ, ఎల్.నర్సింహారావు మాదిగ, రాపర్తి ప్రదీప్ మాదిగ, పిల్లర్ల సత్యనారాయణ మాదిగ, బండారి శివరాజ్ మాదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 7నుంచి "ఇండియా ఆర్ట్ ఫెస్టివల్"

హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త: కళా ప్రియులైన హైదరాబాద్ వాసులను అలరించేల మూడురోజులపాటు ఇండియా ఆర్ట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాజేంద్ర పాటిల్, దివ్యరెడ్డి తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఫెస్టివల్‌కు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా రాజేంద్రపాటిల్ మాట్లాడుతూ ప్రతి యేటా ముంబై , బెంగళూరు నగరాలల్లో నిర్వహించే ఈఫెస్టివల్ మొదటిసారి హైదరాబాద్ రెతిబౌలిలో కింగ్స్ కోహినూర్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడురోజులపాటు నిర్వహిస్తున్నామని ,ఇందులో దేశవ్యాప్తంగా 250 మంది కళాకారులు, 30మంది ఆర్ట్ గ్యాలరీలు, 3500 కళాఖండాలను కళాప్రియులకు అందించేలా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఒకేచోట ప్రముఖ కళాకారులు వేసిన చిత్రాలు, కళాకృతులు లభిస్తాయని, కళా ప్రేమికులకు ఇదొక సు వర్ణ అవకాశం అన్నారు. వాటితోపాటు వివిధ రకాల ఫ్యూజన్ షోలు, సంగీత కచేరీలు, లైవ్ పెయింటింగ్ ప్రదర్శనలు ఈఫెస్టివల్‌లో ఉంటాయని పేర్కొన్నారు.

టిడిపి విజయం పట్ల నేతల హర్షం

అఫ్జల్‌గంజ్, జూన్ 5 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీ స్థానాలల్లో ఘన విజయం సాధించడం పట్ల ప్రజా ఏక్తాపార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగవ సారి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రత్యేక అభివృద్ధి సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

డ్రైనేజి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నాం : కమిషనర్

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో డ్రైనేజి పనులు పరిశీలించిన కమిషనర్ శరత్‌చంద్ర

నార్సింగి, జూన్ 5 ప్రభాతవార్త : వచ్చే వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని కాళికా నగర్, ఓంనగర్ కాలనీలలో జెట్టింగ్ మిషన్, డిసిల్టింగ్ ఆటోల ద్వారా డ్రైనేజి పనులను పరిశీలించారు. డ్రైనేజి కాలువల పూడికను తీయించారు. మ్యాన్‌హోల్ పైకప్పులన్నింటిని సరి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమవుతుందని, వరదలు వచ్చి భూగర్భ డ్రైనేజి పైపులు పొంగే ప్రమాదం ఉంటుందని, శానిటేషన్ కార్మికులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీరు సులువుగా వెళ్లేందుకు అక్కడక్కడ మ్యాన్‌హోల్స్ తెరుస్తారని, ఈ సమయంలో తప్పకుండా అక్కడ హెచ్చరిక బోర్డులు పెట్టడంతో పాటు ఓ కార్మికుడు అక్కడే ఉండి వాహనదారులు, పాదచారులను హెచ్చరిస్తుండాలని ఆదేశించామని తెలిపారు. గతంలో మ్యాన్‌హోల్స్‌లలో పడి చాలా మంది ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలున్నాయని, అలాంటి దుర్ఘటనలు మన కార్పోరేషన్ పరిధిలో చోటు చేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. పారిశుద్యం జవాన్లు ఎవరి ఏరియాల్లో వారు వర్షాకాలం పూర్తయ్యే వరకు మరింత శ్రద్ధగా పనులు చేయాలని, వరద నీటి విషయంలో గాని చెత్త సేకరణ విషయంలో గాని ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేష్, జవాను సావిత్రి, డ్రైనేజి టీం కాళిదాసు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వవిద్యాలయంలో జ్యోతిషంపై సదస్సు : జ్యోతిషబ్రహ్మ డా. నరసింహస్వామి

నాంపల్లి, జూన్ 5 ప్రభాతవార్త : జ్యోతిషశాస్త్రంలో ఆసక్తికలిగిన ఔత్సాహికుల కోసం ఈ నెల 23న నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జ్యోతిషంపై సదస్సు నిర్వహిస్తున్నామని ఎన్ఎన్ లైవ్ అస్ట్రో ఆర్యాన్ ఆస్ట్రాలజీ రీసెర్చ్ కేంద్రం జ్యోతిషబ్రహ్మ డా. నరసింహస్వామి మీడియాకు తెలిపారు. అలాగే ఔత్సాహికుల కోసం జ్యోతిష ప్రవీణ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను కూడా ఆహ్వానిస్తున్నట్లు, ఈ కోర్సులకు సంబంధించిన తరగతులను ఈ నెల 30వ తేదీ నుండి ప్రారంభిస్తున్నట్లు, తరగతులు ఆన్‌లైన్ జూం మాధ్యమం ద్వారా జరుగుతాయని వివరించారు. ఈ కోర్సులకు దరఖాస్తులు చేసుకున్నవారు మాత్రమే 23న ఉదయం 10.30 నుండి జరిగే జ్యోతిష సదస్సుల్లో పాల్గొనవచ్చునని, ఈ కోర్సుల్లో చేరడానికి అర్హత కలిగిన వారికి 70శాతం రాయితీ కల్పించబడుతుందని, కోర్సుల పూర్తి వివరాలు సదస్సులో తెలుపుతామని అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతీఒక్కరికీ పరిహార భాస్కర పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తిగల వారిని ఉత్తమ జ్యోతిష్కుడిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం, ధ్యేయమని నరసింహస్వామి పేర్కొన్నారు.

మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కి అభినందనల వెల్లువ..

ఈటెల రాజేందర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 5, ప్రభాతవార్త

లోక్‌సభ ఫలితాల్లో దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ మల్కాజ్‌గిరి ఎంపీగా ఘన విజయం సాధించిన ఈటెల రాజేందర్‌ని కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులు బుధవారం ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇతర బీజేపీ నాయకులతో కలిసి పార్లమెంట్ సభ్యులు రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనని శాలువాతో సత్కరించారు. అనంతరం వడ్డేపల్లి మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో భారీ మెజార్టీ సాధించడం అభినందనీయమని అన్నారు. గత రెండు నెలలుగా ఈటెల రాజేందర్ విజయానికై శ్రమించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీజేపీ పోలింగ్ శాతం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవాలయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం..

ఎమ్మెల్యే వివేకానందకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నిజాంపేట్, జూన్ 5, ప్రభాతవార్త

డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్, శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ ఛైర్మన్ కోలన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్ఎంసి బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్‌లు బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 7, 26వ డివిజన్‌లో ఈ నెల 8వ తేదీన శ్రీనివాస నగర్‌లో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కెపి వివేకానందను ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, ఎన్.హరిబాబు, దీపక్, గురుస్వామి, వెంకట్‌రెడ్డి, నాయకులు సాంబశివరెడ్డి, నీరుడు యాదగిరి, జలగం చంద్రయ్య, వేముల శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటుంది : రఘునాథ్ యాదవ్

కంటోన్మెంట్, జూన్ 5 ప్రభాతవార్త : గత అసెంబ్లీ ఎన్నికల్లో జీహెచ్ఎంసీ పరిధిలో ఒక్క అసెంబ్లీ స్థానం కూడా కాంగ్రెస్ పార్టీ సాధించుకోలేకపోయిందని, తాజాగా జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించిందని సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జి రఘునాథ్ యాదవ్ తెలిపారు. కంటోన్మెంట్‌ను కాంగ్రెస్ కైవసం చేసుకున్న సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తె స్వర్గీయ లాస్యనందిత గత ఎన్నికల్లో విజయం సాధించారని తెలిపారు. ఆమె కాలం చేయడంతో జరిగిన ఉప ఎన్నికలో లాస్యనందిత సోదరి నివేదిత ఎన్నికల్లో పోటీ చేసినప్పటికి కంటోన్మెంట్ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఎంతో నమ్మకంతో శ్రీగణేష్‌ను గెలిపించారన్నారు. నివేదితపై సానుభూతి కూడా పనిచేయలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీపై ఎంతో నమ్మకంతో అభ్యర్థిని గెలిపించిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి శ్రీగణేష్ సమస్యలను పరిష్కరించడంతో పాటు కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తారని చెప్పారు.

మహారాజశ్రీ 2వ ఆదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్

E.P.1401/2022

బిట్వీన్:-

ఎమ్.వి.హనుమంతరావు ...డిక్రీహోల్డరు

మరియు

1. శ్రీ డి.దత్తాత్రేయ ప్రసాద్
2. శ్రీమతి పద్మజ

...జడ్జిమెంటు డెటార్

నోటీసు

1. శ్రీ దత్తాత్రేయ ప్రసాద్ S/o. జి.ఉమామహేశ్వరయ్య, వృత్తి: ప్రైవేటు ఉద్యోగి, R/o. ప్లాట్ నెం. 36-W, రోడ్డు నెం.3, హరిపురి కాలనీ, అల్మాపురి, క్రొత్త నాగోలు, హైదరాబాద్-35.
2. శ్రీమతి జి. పద్మజ W/o. దత్తాత్రేయ ప్రసాద్, గృహిణి R/o. ప్లాట్ నెం.36-W, రోడ్డు నెం.3, హరిపురి కాలనీ, అల్మాపురి, క్రొత్త నాగోలు, హైదరాబాద్-35.

ఇందుమూలంగా పైన పేర్కొన్న మీకు తెలియచేయునది ఏమనగా సదరు పై గౌరవనీయులయిన పై కోర్టు వారు పై నంబరు గల అమలు పిటీషను తిరిగి రీఓపెన్ చేసి తేది: 19.06.2024నకు మీ హాజరునకై వాయిదా వేసియున్నారు. సదరు తేదీ రోజున మీరు ఉదయం 10.30గం.లకు సదరు కోర్టు నందు ప్రత్యక్షంగా గాని మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరు అయ్యి మీ జవాబు ఇవ్వగలరు. అట్లు మీరు హాజరు కాని ఎడల పై అమలు మీ పరోక్షమున నిర్ణయించబడును.

ఈ పబ్లికేషను కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ప్రచురింపచేయడమైనది.

ఎల్.బి.నగర్ కె.వి.శేఖర్

తేది: 05.06.2024 వి.సంగీత

డిక్రీ హోల్డరు తరపు న్యాయవాదులు

SRT 845, Industrial Housing Colony, Sanath Nagar, Hyderabad-18.

In the Court of Hon'ble XI Junior Civil Judge City Civil Court At Secunderabad

O. S. No. 256/2024

Between

Mrs Sushmita Roy and another ....**Plaintiffs**

And

1. The Mandal Revenue Officer, Secunderabad ......**Defendants**

NOTICE

Please take notice that the above named plaintiffs have filed a suit before the above mentioned Hon'ble Court for declaration of legal heir of Late Goutam Kumar Roy. The Hon'ble Court was pleased to post the matter on 07.06.2024 for your appearance at 10.30 am either in person or through duly appointed counsel, else the matter shall be decided in your absence as per law.

(By the order of the Hon'ble Court)

Sd/- Vinita R Chauhan, B.Sc., LL.M., Advocate

38 Nirman Tower Flat No 102, East Marredpally Secunderabad- 500026 TG

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT : SECUNDERABAD

O.S. No. 138 of 2024

Between :

Ponnam Sunitha, W/o.Late P. Mohan Kumar, aged about 44 years, Occ: Housewife, R/o.H.No.11-3-664/320, Sanjeevapuram Colony, Parsigutta, Secunderabad, Hyderabad – 500061. ...**Plaintiff**

And

1.The Tahsildar, Musheerabad Mandal Musheerabad, Secunderabad.
2. All concerned ...**Defendants**

Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiff is the legal heir of the deceased Ponnam Mohan Kumar who died on 15-10-2023. The above suit is posted on 12-06-2024. If any person or persons having any objection/interest in respect of the claim made by the plaintiff may appear before the said Hon'ble Court at 10.30 A.M. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

// By order of the Hon'ble Court//

V.VEDA VIKAS, Advocate,

C-78, HUDA Colony, Saroornagar, Hyderabad – 500035.

Mobile: 9492335599

Counsel for the plaintiff

BEFORE THE COURT OF HONORABLE DEBTS RECOVERY TRIBUNAL-II AT HYDERABAD

O.A NO: 49 of 2024

Between:

BANK OF MAHARASHTRA a Banking Company, (a public sector Bank) Constituted under the Banking Companies (Acquisition and Transfer of Undertakings) Act-Act V of 1970 Having its Head office at "LOKMANGAL" 1501, Shivaji Nagar Pune, Kothaguda branch rep by Shri. Dosakayalapati Ashok Kumar S/o Shri. Aadi Narayana a/a 36 Branch Manager, D.No: 2-41/13/1, Kondapur, Sherilingampally Mandal, Kothaguda, Ranga Reddy District, Hyderabad 500084. ...**APPLICANT**

And

1. Mr. PARVATHANENI VIJAY KUMAR, S/o Sree Mohan Parvathaneni, a/a 47 yrs, Occ: Builder & developer, H.No: 8-2-603/1/7, Road No:10, Banjara hills, Hyderabad 500034.
2. M/S Green Engineers & Fabricators.
3.M/S Sai Ashirwad Infrastructure
4. M/S Pinnacle Engineers and Contractors All rep by its Proprietix MRS. PARVATHANENI DEEPIKA H.No: 8-2-603/1/7, Road No:10, Banjara hills, Hyderabad 500034.
5. MRS. PARVATHANENI DEEPIKA W/o Mr. P Vijay Kumar, a/a 43yrs, Occ: Builder & developer, H.No: 8-2-603/1/7, Road No:10, Banjara hills, Hyderabad 500034

.... **DEFENDANTS**

Please take notice that the applicant has filed the above O.A for recovery of money. As per the orders dt.04.06.2024 service of Summons are ordered by way of paper publication. The above said case is posted to 16-07-2024 at 10.30 A.M. in the above Court. The Defendants may approach this Honorable Court with valid documents either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

// BY ORDER OF THE COURT//

TSS Krishna

Advocate

OFF : H.No.8-3-167/A/29, Vikaspuri colony, Near A.G's colony , Hyderabad-500038

Mobile; 7396970010

E-mail: tsskrishna@gmail.com

వికసించిన కమలం - పల్టీ కొట్టిన కారు

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు నష్టం

కాంగ్రెస్ పార్టీలో నాయకులు పెరిగిన ఓట్ల శాతం పెరగలేదు

ఎల్.బి.నగర్, జూన్ 5 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీలో అంతర్మథనం మొదలైంది. ఎల్బీనగర్ నియోజకవర్గంలో డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలయ్యింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత బిఆర్ఎస్, బిజెపి ఇతరపార్టీల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి నాయకులు, కార్యకర్తలు వలస వచ్చారు. ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ కార్పొరేటర్లు మాజీ చైర్మన్లు నియోజకవర్గ డివిజన్ పరిధిలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అధికార కాంగ్రెస్ పార్టీకి ఎల్బీనగర్ నియోజకవర్గంలో బలంగా పెరిగిందని ఆశించినప్పటికీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికలలో ఎంతమంది నాయకులు వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పరాజయం తప్పలేదు. ఇక బిఆర్ఎస్ పరిస్థితి నియోజకవర్గంలో ఇబ్బందికరంగా మారింది. నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ హవా చెలాయించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్య నాయకులంద రూ బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దీంతో పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థి పరిస్థితి దయనీయంగా తయారయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బిఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో చాలా తక్కువ మెజారిటీ రావడంతో మూడో స్థానానికి వెళ్ళింది. అయితే నియోజకవర్గంలో 11 స్థానాల్లో కార్పొరేటర్లను గెల్చుకున్న బిజెపి గత అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి చెందినప్పటికీ పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం భారీ విజయాన్ని మూటగట్టుకుంది. పార్టీ శ్రేణులు ఒకే తాటిపై నిలబడి పార్టీ గెలుపు కోసం ముమ్మర ప్రయత్నం చేయడం కమలానికి కలిసి వచ్చింది. దీంతో ఎల్బీనగర్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కు లక్షపై చిలుకు మెజారిటీ సాధించగలిగారు. బిజెపి, కాంగ్రెస్ మధ్య పోటా పోటీ ఉన్నప్పటికీ బిఆర్ఎస్ పరిస్థితి మాత్రం దయనీయంగా మారింది. రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు అధికారాన్ని చలాయించిన బిఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గంలో భవిష్యత్తులో మనుగడ కాపాడుకుంటుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

జిల్లెలగూడ శ్రీవారి ఆలయ హుండీ లెక్కింపు

కార్పొరేటర్, అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపును నిర్వహిస్తున్న దృశ్యం

సరూర్‌నగర్, జూన్ 5 (ప్రభాతవార్త): బాలాపూర్ మండలం జిల్లెలగూడ గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ మత్తా వ్రతాత వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయ (పరకామణి) లెక్కింపు బుధవారం జరిగింది. గత మార్చి నెల 28వ తేదీ నుండి ఈ నెల జూన్ 5వ తేదీ వరకు (గత నెల మేలో జరిగిన బ్రహ్మోత్సవాలను కలిపి) వచ్చిన ఆలయ ఆదాయాన్ని లెక్కించారు. ఆలయ ఇఒ వై.శ్రీనివాస్‌రెడ్డిఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో విచ్చేసిన మహేశ్వరం శివగంగ రాజరాజేశ్వర దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎల్.మురళీకృష్ణ, కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, ఆలయ తాజా మాజీ ధర్మకర్తలు బొమ్మురబోయిన యాదగిరి ముదిరాజ్, పోరెడ్డి జంగారెడ్డి, చింతపల్లి జ్ఞానేశ్వరాచారి, పూజారి రాఘవాచారి, ప్రధాన అర్చకుడు డింగిరి రామాచారిలతో పాటు మీర్‌పేట్ పోలీసుల సమక్షంలో హుండీలను తెరిచి లెక్కింపు ప్రారంభించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన లెక్కింపు సందర్భంగా ఆలయ సిబ్బంది అశోక్, కుంటల మహేందర్‌గౌడ్‌లతో పాటు పలువురు స్వచ్ఛంద శ్రీవారి సేవకులు హుండీ ఆదాయాన్ని లెక్కించారు. అయితే సుమారు రెండు నెలల పది రోజులకు సంబంధించిన హుండీ ఆదాయం రూ.1,83,072 వచ్చింది. ఈ నేపథ్యంలో ఆదాయం మొత్తాన్ని ఆలయ ఖాతా ఉన్న జిల్లెలగూడ గాయత్రీనగర్‌లోని ఎస్‌బిఐ బ్యాంకులో ఇఒ శ్రీనివాస్‌రెడ్డి జమచేశారు.

సమస్యలను పరిష్కరించాలని క్రీడా కాంట్రాక్టు కార్మికుల ఆందోళన

క్రీడ గేటు ముందు ఆందోళన చేస్తున్న కార్మికులు

హయత్‌నగర్, జూన్ 5 (ప్రభాతవార్త): హయత్‌నగర్‌లోని కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ(క్రీడ)లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పర్మినెంట్ చేయాలని సిఐటియూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం వారం రోజులుగా ధర్నా చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోకపోవడం లేదని కార్మికులు నల్ల బ్యాడ్జీలను ధరించి క్రీడ గేటుముందు ఆందోళనా నిరసన తెలిపారు. క్రీడలో 30 ఏళ్లుగా కార్మికులు పనిచేస్తున్నా వారికి కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. యూనిఫాం, షూ ఇవ్వడం లేదని, బోనస్ కూడా అందించలేదన్నారు. సమస్యల పరిష్కారంలో ఆలసత్వం వహిస్తే చేస్తున్న కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తే మేనేజర్లు వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనాలను అమలు చేయడంతో పాటు సదుపాయాలను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దర్శన్, రాజు, నాగయ్య, బాలరాజు, శ్రీకాంత్, అనిత, గీత పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆధ్వర్యంలో భారత్ కళామేళా

వివరాలను వెల్లడిస్తున్న నర్సింగ్‌రావు, నాగభూషణం తదితరులు

మలక్‌పేట, జూన్ 5 (ప్రభాతవార్త): ఫ్రెండ్లీ ఎన్విరాన్‌మెంట్ ఫర్ ది డిసేబుల్డ్ (ఫెడ్) వరల్డ్ పద్మశాలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులు, సకలాంగులతో కూడిన వ్యాపార ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను భారత్ కళామేళా పేరుతో ఈ నెల 8వ తేదీనుండి జూన్ 16 వరకు పది రోజులపాటు మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని దివ్యాంగుల జాతీయ పార్కులో నిర్వహించనున్నట్లు ముఖ్య నిర్వాహకులు గజం నర్సింగ్‌రావు తెలిపారు. మలక్‌పేటలోని దివ్యాంగుల పార్కులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం దివ్యాంగులైన కళాకారులతో సాంస్కృతిక, వినోద తదితర కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఈ మేళా ద్వారా దివ్యాంగులకు కూడా సకలాంగులతో సమానంగా వ్యాపార, పారిశ్రామిక సేవా రంగాల్లో రాణించగలమనే ఉత్సాహాన్ని పెంపొందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. దివ్యాంగులు, సకలాంగులు తయారు చేసిన వివిధ రకాల వస్తువులను ప్రదర్శనలో ఉంచనున్నట్లు తెలిపారు. ప్రవేశం ఉచితమని, అందరూ రావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడ్ సెక్రెటరీ జనరల్ సెక్రెటరీ చెరుకు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ పిఎస్‌లో హత్యకు గురైన మహిళ కుటుంబ సభ్యులు, బంధువుల ధర్నా

చొచ్చుకువచ్చిన మృతురాలి కుటుంబ సభ్యులను, బంధువులను బయటకు పంపి పిఎస్ తలుపులను మూసిన ఎస్ఐ సుధాకర్

సరూర్‌నగర్, జూన్ 5 ప్రభాతవార్త: వియ్యంకుడి చేతిలో దారుణ హత్యకు గురైన వియ్యపురాలికి సంబంధించిన కుటుంబసభ్యులు, బంధువులు బుధవారం మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. నిందితులను ఇంకా అరెస్టు చేయలేదంటూ ఆగ్రహంతో ఆందోళన చేస్తున్న వారంతా పోలీస్ స్టేషన్‌లోకి మూకుమ్మడిగా చొచ్చుకుపోయి ముట్టడి చేసినంత పని చేశారు. దీంతో ఉలిక్కిపడ్డ పోలీసులు పిఎస్‌లోనికి ప్రవేశించిన వారందరికీ నచ్చజెప్పి బయటకు పంపారు. వివరాల్లోకివెళ్తే.. వినాయకహిల్స్‌లో నివాసం ఉంటున్న వియ్యపురాలు కొర్ర లలిత ఇంటికి మంగళవారం మధ్యాహ్నం తన కూతురును చూడడానికి వచ్చిన మహేశ్వరం కెసి తాండాకు చెందిన జరావత్ ప్రభు అక్కడ జరిగిన గొడవలో పట్టలేని కోపంతో లలిత తలపై సుత్తితో మోది హత్య చేశాడు. దీంతో మీర్‌పేట్ పిఎస్‌లో హత్య కేసు నమోదైంది. అయితే బుధవారం హతురాలి భర్త, కొడుకుతో పాటు పెద్ద సంఖ్యలో బంధువులు మీర్‌పేట్ పిఎస్‌కు వచ్చి ధర్నా చేశారు. లలిత హత్యతో ప్రభుతో పాటు శాంతి, స్వాతి, శ్రీనులకు సంబంధం ఉందని వారు ఆరోపిస్తూ అందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వారితో తమకు ప్రాణహాని ఉందని హతురాలి కొడుకు ఆరోపించాడు. ఇదిలా ఉండగా ఆందోళన చేస్తున్న వారంతో ఒక్కసారిగా స్టేషన్‌లోకి చొచ్చుకురావడంతో ఖంగుతిన్న పోలీసులు వెంటనే తేరుకొని వారిని బలవంతంగా బయటకు పంపారు. ఎస్ఐ సుధాకర్ ఆందోళన చేస్తున్నవారు లోనికిరాకుండా ఏకంగా పోలీస్‌స్టేషన్ ప్రధాన ద్వారాన్ని మూసేశారు. ఆ తర్వాత వారికి నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.

నూతన డ్రైనేజీ నిర్వహించాలి : పవన్

డ్రైనేజీ సమస్యల పరిశీలిస్తున్న పవన్ కుమార్

హైదరాబాద్, జూన్ 5 ప్రభాతవార్త: కాలనీ ప్రజల సమస్యను గుర్తించి నూతన డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం కొల్లం చేపట్టాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటీ పవన్ కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ గోకుల్ నగర్ కాలనీలో జలమండలి జిఎం బలరాం, డిజిఎం శ్రీనివాస్ తో కలిసి డ్రైనేజ్ సమస్యను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల క్రితం నాటి డ్రైనేజీ వల్ల కాలనీలలో లీకేజీలు ఏర్పడి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. మురుగునీరు బయటకు రావడంతో కాలనీలో పరిస్థితి దయనీయంగా తయారయిందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నూతన డ్రైనేజ్ లైన్ చేయాలని సూచించారు. స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు. అందుకు స్పందించిన అధికారులు నూతన డ్రైనేజ్ లైన్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రామకృష్ణ రెడ్డి, ఇన్చార్జి అరీఫ్, దయాకర్, స్థానికులు సంపత్ యాదవ్, చందు యాదవ్, లావణ్య, శ్రీనివాస్ రెడ్డి, గట్టు మహేష్, సుందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన గిరిజన విద్యార్థిని పూజ నేనావత్

తుర్కయాంజాల్, జూన్ 5 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం, ఉర్సు రంగాపూర్ తండాకు చెందిన గిరిజన విద్యార్థిని నేనావత్ పూజ ఎంబిబిఎస్ సీటు సాధించింది. తమ పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని మంచిఉద్యోగాలు సంపాదించాలనే ధ్యేయంతో తల్లిదండ్రులు శ్రమించగా విద్యార్థిని కూడా కష్టపడి చదివి ఉత్తమ ఫలితాన్ని సాధించింది. పిల్లల చదువు కొరకు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ ఇంద్రమ్మ కాలనీలో నివాసం ఉండి పిల్లలను ఉన్నత స్థాయిలో చదివించుకోవాలని రాత్రి, పగులు తండ్రి ఆటో నడిపి పిల్లలకు విద్యాభ్యాసం చేయించారు. తల్లి దండ్రుల శ్రమకు తగ్గట్టుగా కూతురు పూజకు ఎంబిబిఎస్ ఫ్రీ సీటు వచ్చినం దుకు తల్లిదండ్రులు ఎంతో ఆనందంగా ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని పూజ మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని చూసి నేను కూడా చదువుపై ఆసక్తి పెంచుకున్నాను అన్నారు. తల్లిదండ్రుల కలలను నెరవేర్చడానికి కష్టపడి చదివి ఎంబిబిఎస్ సీటు సాధించానని తెలిపారు. నాలాగా పేద విద్యార్థులు చదువుకు దూరం కాకుండా కష్టపడి చదువుకోవాలన్నారు.

కొండాకు ఎమ్మార్పీఎస్ నేతల సన్మానం

కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని అభినందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సరూర్‌నగర్, జూన్ 5 ప్రభాతవార్త: చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా ఘన విజయం సాధించిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని బాలాపూర్ మండలానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు ప్రధాని మోడీ హామీనిచ్చిన నేపథ్యంలో మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు బిజెపి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన ఎమ్మార్పీఎస్ చేవెళ్ళలో గెలుపొందిన విశ్వేశ్వర్‌రెడ్డిని స్థానిక బాలాపూర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనను శాలువాతో సన్మానించి బొకేనిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి బొర్ర రవిమాదిగ, బాలాపూర్ మండలనాయకులు ముచ్చర్ల ఆనంద్, తొట్ల శ్రీనివాస్, డికె నర్సింహ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈటెల విజయంపై బిజెపి నేతల సంబరాలు

ఈటల రాజేందర్‌కు అభినందనలు తెలుపుతున్న గడ్డం సాయికిరణ్ తదితరులు

ఉప్పల్, జూన్ 5 ప్రభాతవార్త : మల్కాజిగిరి ఎంపిగా ఈటల రాజేందర్ విజయం సాధించడం పట్ల పలువురు బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం మల్కాజిగిరి ఎంపిగా ఎన్నికైన ఈటల రాజేందర్‌ను బిజెపి సీనియర్ నేత గడ్డం సాయికిరణ్ ఆధ్వర్యంలో పలువురు నేతలు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరిలో బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బిజెపి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు చూసి ప్రజలు ఓటు వేశారని తెలిపారు. ఈటల రాజేందర్ గెలుపు కోసం పార్టీ నేతలు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు గడ్డం వెంకట్, హన్మంత రావు, రాగి వెంకట్‌రెడ్డి, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ వేడుకలు

సీనియర్ సిటిజన్స్‌తో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న భావన శ్రీనివాస్ తదితరులు

వనస్థలిపురం,జూన్ 5 ప్రభాతవార్త: కన్న తల్లి 9 నెలలు మోస్తుంది - 90 సం.లు పైగా యోయాల్సిన నేల తల్లిని కాలుష్యం నుండి కాపాడుకుందాం... అంటూ సీనియర్ సిటిజన్స్‌తో భావన శ్రీనివాస్ ప్రమాణం చేయించారు. ప్రభుత్వం నియోజకవర్గానికి కనీసం ఒకటి చొప్పున ప్లాస్టిక్, చెత్త రీ సైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం వనస్థలిపురం పోస్ట్ ఆఫీస్ నుండి హుడా కాంప్లెక్స్ మీదుగా యోగా సెంటర్ వరకు ప్లకార్డులతో, పర్యావరణ పరిరక్షణ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అద్యక్షులు పి.నరసింహా రావు ముఖ్యఅతిథిగా, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాధవ రావు సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్, చెత్త రీసైక్లింగ్ యూనిట్లను ప్రభుత్వం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం, ప్రజలు, అధికారులు సమన్వయంతో కలిసి పూనుకుని కాలుష్య పరిష్కారాలకు ప్రత్యక్ష కార్యాచరణకు నడుం బిగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పి.రామిరెడ్డి, కె.రాంప్రసాద్, కె.క్రిష్ణారెడ్డి, అశోక్ రాజు, సాంబశివరావు, ప్రతాపరెడ్డి, పెంటపాటి కృష్ణాదిశేషు, డా॥డి.వెంకటేశ్వర్లు, డా॥సిరిపురపు అప్పారావు, జాగృతి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంలో యువతకు శిక్షణ

శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్రశంసా పత్రాలను అందజేస్తున్న దృశ్యం

వనస్థలిపురం,జూన్ 5 ప్రభాతవార్త: మనిషి నిరంతరం అధ్యయనంచేసే నిత్య విద్యార్థి. అందుకే ఎప్పుడు చదవడం, నేర్చుకోవడం వంటివి నిత్యకృత్యంలో భాగం చేసుకోవాలని ఇంపాక్ట్ ఫౌండేషన్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఇంపాక్ట్ ఐసిఐ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆదినారాయణరెడ్డి అన్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాసం, పిల్లల గోల్ సెట్టింగ్ అంశాలపై శిక్షణ కార్యక్రమంలో వనస్థలిపురం, వైదేహినగర్‌లోని లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ కరెస్పాండంట్ శశాంక్ పాలోజు, ప్రిన్సిపాల్ పాలోజు స్వదేశీ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము పొందిన శిక్షణతో ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యార్థులకు, వ్యక్తిత్వ వికాసం, పిల్లల పెంపకం- తల్లిదండ్రుల పాత్ర అంశాలపై శిక్షణ అందించి వారిలోని నైపుణ్యం వెలికి తీస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గంప నాగేశ్వర్‌రావు, యాక్టర్ ప్రదీప్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితోపాటు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామెల్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందిస్తున్న దృశ్యం. (ప్రభాతవార్త, తుర్కయాంజాల్)

కన్న తల్లిని గెంటివేసిన కొడుకు..

వృద్ధురాలికి మద్దతుగా ఇంటి ముందు నిరసన

చిలుకానగర్‌లో కొడుకు ఇంటి ముందు నిరసన వ్యక్తం చేస్తున్న తల్లి రమాదేవి

వృద్ధురాలికి మద్దతుగా ఇంటి ముందు నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

ఉప్పల్, జూన్ 5 ప్రభాతవార్త : నవ మాసాలు మోసి కని పెంచిన కన్న తల్లిని ఇంటి నుంచి బయటకు గెంటి వేయడంతో కొడుకు ఇంటి ముందు నిరసనకు దిగిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకానగర్‌లో నివసించే వంగరి రమాదేవికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రమాదేవి భర్త సుదర్శన్ 1997లో చనిపోయినట్లు తెలిపారు. ఈమే ముగ్గురు కూతుళ్ల, కుమారుడికి పెళ్లిలు జరిగిపోయినట్లు తెలిపారు. కొడుకు శివశంకర్, కోడలు లావణ్యకు స్థానికంగా ఒక ప్రైవేటు స్కూల్ నడిపిస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో కొద్ది రోజుల క్రితం శివశంకర్ తన తల్లి ఆస్తిని బలవంతంగా తన పేరుతో రాయించుకున్నట్లు తల్లి రమాదేవి ఆరోపించింది. సొంత సోదరిమణులను సైతం పుట్టింటికి రాకుండా శివశంకర్ అడ్డుకున్నాడని, రమాదేవిని బయటకు గెంటివేయడంతో వృధ్యాశ్రమంలో చేరినట్లు తెలిపారు. దీంతో ముగ్గురు కుమార్తెలు బుధవారం ఇంటికి తీసుకెళ్లి ఇంటి ముందు నిరసనకు దిగారు. పలువురు మహిళా సంఘం నేతలు కూడా వృద్ధురాలికి మద్దతుగా ఇంటి ముందు బైఠాయించారు. ఇంటికి తాళం వేసి ఉండడంతో పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. ఫిర్యాదు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. దీనిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

స్విస్ క్యాస్టిలే బేకరీలో అధికారుల తనిఖీలు

ఉప్పల్‌లో స్విస్ క్యాస్టిలే బేకరిలో తనిఖీ చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

ఉప్పల్, జూన్ 5 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని స్విస్ క్యాస్లే బేకరీలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బేకరిలో గడువు ముగిసిన మూడు కిలోల గ్రీన్ మూంగ్, ఈటింగ్ సోడా స్వాధీనం చేసుకున్నారు. దీంతోపాటు బేకరిలో బిస్కెట్లు, బెల్లం,కాజు, తదితర వస్తువులు ఎఫ్ఎస్ఎస్ఎఐ లేబుల్ నిబంధనలు పాటించలేదని అధికారులు పేర్కొన్నారు. నిబంధనలు పాటించలేదని రూ.2లక్షల 70వేల జరిమానా విధించారు. బేకరిలో తక్కువ టిడిఎస్ ఉన్న ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. సిబ్బంది ఫుడ్ హ్యాండర్లు, హెయిర్ క్యాపులు, గ్లోస్, అప్రాన్‌లు ధరించాలని సూచించారు. ఆహార తయారీకి ఉపయోగించి నీటిని పరిశీలన కోసం పంపినట్లు తెలిపారు. నిబంధనలు పాటించని హోటల్స్, రెస్టారెంట్లపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారం బిజెపిదే : శంకర్‌రెడ్డి

సరూర్‌నగర్, జూన్ 5 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణలో బిజెపి మరింత పుంజుకొని రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో అత్యధిక స్థానాలతో పాటు కీలకమైన చేవెళ్ళ స్థానంలో బిజెపి విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శంకర్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలోని మహనీయుల విగ్రహాలున్న బాలాపూర్ చౌరస్తాలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరంతో పాటు రాష్ట్రంలోని మెజార్టీ స్థానాల్లో బిజెపి పాగా వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీలంపల్లి రాజశేఖర్ కురుమ, రామిడి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేరు కులస్థులకు నామినేటెడ్ పోస్టులను కేటాయించాలి : పోల్కం శ్రీనివాస్



ఎంపి మల్లు రవిని సన్మానిస్తున్న పోల్కం శ్రీనివాస్ తదితరులు

మలక్‌పేట, జూన్ 5 ప్రభాతవార్త: మేరు కులస్థులకు నామినేటెడ్ పోస్టులను కేటాయించాలని టిపిసిసి ఎబిసి సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి నాగర్‌కరూల్ ఎంపిగా విజయం సాధించిన డాక్టర్ మల్లు రవిని ఘనంగా సన్మానించి కిరీటధారణ చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. మేరు కులస్థులతో సీనియర్ నాయకుడు పోల్కం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆయనను నామినేటెడ్ పదవులలో ఛైర్మన్‌గా అవకాశం కల్పించాలని తెలంగాణ మేరు సంఘం ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శంకర్, ఎంపి మల్లు రవికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోల్కం వినయ్‌రాజ్, వెన్ను శివకుమార్, నవీన్‌కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కూటమి విజయం ప్రజల విజయం

మలక్‌పేట, జూన్ 5 ప్రభాతవార్త: ఆంధ్రాలో టిడిపి కూటమి గెలుపు ప్రజల విజయమని తెలంగాణ టిడిపి రాష్ట్ర కార్యదర్శి అన్నపూర్ణ పేర్కొన్నారు. ఆంధ్రాలో టిడిపి కూటమి విజయం సాధించడంతో మలక్‌పేటలో ఆమె ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబురాలు నిర్వహించారు. అదే విధంగా తిరుమలహిల్స్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంతో తెలుగు దేశం జాతీయ అధ్యక్షుడు, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గోత్ర నామాలతో పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశక్షల ఉన్న చీకటి రోజులు తొలిగిపోయి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రంలో వెలుగులు తీసుకువస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి విజయ్ రాజ్, రాష్ట్ర తెలుగు మహిళా విభాగం కార్యాలయ కార్యదర్శి శాంతి, మూసారాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు దీపక్‌జైస్వాల్, నాయకులు పి.శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌నాయుడు, జీవన్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.